TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 06, ఆదివారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 118 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

అమెరికా మోస్ట్ వాంటెడ్ మోసగాడు మంజీత్ సింగ్ పంజాబ్‌లో అరెస్ట్..!

అమెరికా లో భారీ మోసానికి పాల్పడి, ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ 'మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న భారత సంతతి వ్యక్తిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు 600,000 డాలర్ల (భారత కరెన్సీలో రూ. 5.7 కోట్లు) మోసం కేసులో నిందితుడైన 65 ఏళ్ల మంజీత్ సింగ్ బేడీ లో అదుపులోకి తీసుకున్నారు.

పాలిటెక్నిక్ పిల్లలతో చెలగాటం వద్దు..

కమిటీల పేరుతో కాలయాపన చేయొద్దు : హరీశ్ రావు

రేవంత్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం వల్ల పిల్లల చదువులు మధ్యలో ఆగిపోతా ఉన్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన నిరుద్యోగ యువత నిరసన కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ ఉన్నప్పుడు కరోనా వచ్చినా, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా, ప్రతి సంవత్సరం రెండు వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చింది.

మిగతా 2లో...

విద్యాశాఖలో కీలక మార్పులు..

-టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

-పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్

-బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం

-రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ

-సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్

-పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ

విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల

మిగతా 2లో...

ఆఫ్రికా పెద్దగా.. గ్రీన్‌ల్యాండ్ చిన్నగా..

త్వరలో కొత్త ప్రపంచ పటం

న్యూఢిల్లీ: కొత్త ప్రపంచ పటం కోసం యూఎన్ అసెంబ్లీలో తీర్మానం(ఖచీ = వ ం శీ శ్రీ బ్ అ శీ అ) చేశారు. అయితే ఆ కొత్త మ్యాప్‌లో ఆఫ్రికా ఖండం సైజు పెరగనున్నది. మెర్కేటర్ మ్యాప్‌లో వాస్తవాని కన్నా ఎక్కువ సైజులో కొన్ని ఖండాలు, దేశాలు ఉన్నాయి. ఈక్వేటార్‌కు దూరంగా ఉన్న గ్రీన్‌ల్యాండ్.. మెర్కేటర్ మ్యాప్‌లో ఆఫ్రికా కన్నా పెద్దగా ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ నిజానికి గ్రీన్‌ల్యాండ్ కన్నా ఆఫ్రికా 14 రెట్లు పెద్దది. ఇక కొత్త వరల్డ్ మ్యాప్‌తో ఆ సైజులో క్లారిటీ రానున్నది. ఉత్తర యూరోప్, ఉత్తర అమెరికాను కూడా పాత మ్యాప్‌లో ఈక్వేటర్ దగ్గర ఉన్న దేశాల కన్నా

మిగతా 2లో...

పిల్లలు స్క్రీన్‌కు బానిసవుతున్నారు..

వారిని మైదానంలో ఆడించండి: టీచర్లతో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ఇవాళ జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం. జాతీయ టీచర్ అవార్డులు గెలిచిన వారితో ప్రధాని మోదీ మాట్లాడారు. ఢిల్లీలోని 7, లోక్‌కల్యాణ్ మార్గ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గెలిచిన వారితో మాట్లాడుతూ.. పిల్లలు ఎక్కువగా స్క్రీన్‌కు బానిస అవుతున్నట్లు చెప్పారు. మొబైల్ ఫోన్లకు పిల్లలు హత్తుకుపోతున్నారన్న ఉద్దేశాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఒకవేళ క్రీడల పట్ల పిల్లలో ఆసక్తి పెరిగితే, అప్పుడు ఆ స్క్రీన్ బానిసత్వం నుంచి వాళ్లు బయటపడే అవకాశాలు ఉంటాయని ప్రధాని మోదీ అన్నారు. క్రీడలు అంటే వీడియో గేమ్స్ కాదు అని ఆయన స్పష్టం చేశారు. పిల్లల్లో సృజనాత్మక పెంచాలని, వారిలో ఆటల పట్ల ఆసక్తి పెంచేలా చేయాలన్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి ప్రోగ్రామ్‌లను డిజైన్ చేయాలని టీచర్లకు ప్రధాని సలహా ఇచ్చారు.డ్రగ్స్ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. కొన్ని ప్రధాన నగరాలు, యూనివర్సిటీల్లో ఈ సమస్య ఉందని, కానీ దీని పట్ల సరైన అవగాహన లేదని, ఎటువంటి వివరణ లేకుండానే కొన్ని సార్లు ఆంక్షలు అమలు చేస్తున్నారని అన్నారు. పిల్లల ప్రవర్తన పట్ల టీచర్లు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, వారిలో జరుగుతున్న బీహేవియర్ మార్పులను పరిశీలించాలన్నారు. యావత్ విద్యా వ్యవస్థకు తాను ఒక్క విషయాన్ని చెప్పాలనుకుంటున్నానని, కేవలం పాఠ్య పుస్తకాల బోధనలతో మాత్రమే కాదు, పిల్లలతో మమేకంగా కలిస్తేనే వారిలో మార్పు వస్తుందన్నారు. బాల్యాన్ని అంతం చేయవద్దు అని, ఆ బాల్యాన్ని రక్షించే సామర్థ్యం టీచర్లకు ఉందని, పిల్లలు సజీవంగా ఉండేందుకు కావాల్సిన చర్యలన్నీ చేపట్టడమే టీచర్ల బాధ్యత అని ప్రధాని మోదీ తెలిపారు.

సికింద్రాబాద్ సంగీత్ జంక్షన్ వద్ద పాలిటెక్నిక్ విద్యార్థుల అరెస్ట్..

పాలిటెక్నిక్ విద్య ఉనికిని కోల్పోయేలా కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిన 97 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో కలిపే చర్యలను వెంటనే వెనక్కి తీసు కోవాలని విద్యార్థులు కదం తొక్కు తున్నారు. రేవంత్ సర్కార్‌పై హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనల పర్వం కొన సాగుతోంది .శనివారం పాలిటెక్నిక్ విద్యార్థినులు సికింద్రా బాద్ సంగీత్ జంక్షన్ వద్ద రోడ్డెక్కి కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన 97 జీవోను రద్దు చేయాలని ఆందోళన చేపట్టారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలో రౌండప్ చేస్తోంది. కంటోన్మెంట్ సంగీత్ జంక్షన్ వద్ద నిరసన చేస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థినులకు ఫోన్ చేసి మద్దతు తెలుపుతూ అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 రద్దు చేసేవరకు పాలిటెక్నిక్ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని వారికి మరోసారి భరోసా ఇచ్చారు.ఇప్పటికే విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారని తెలిసిందే. మరోవైపు వారికి మద్దతుగా బీఆర్ఎస్వీ నేతలు ధర్నాలు, నిరసనల్లో పాల్గొంటున్నారు. 97 జీవోను రద్దు చేయకుంటే విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ముస్లింలకు ఇక మతస్వేచ్ఛ వర్తించదా..?

అసదుద్దీన్ ఒవైసీ

ఉత్తరప్రదేశ్ లోని సహరాన్‌పూర్ కలెక్టరేట్ ప్రాంగణంలోని మసీదు (మ్ఝింనబవ) కూల్చివేతపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ తీవ్రంగా స్పందించారు. ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ ఇక వర్తించదా..? అని ప్రశ్నించారు. శనివారం తెల్లవారుజామున ఐదు గంటలకు మసీదును కూల్చివేసినట్లు తెలిపారు. మసీదు ఉనికిని నిరూపించే 1911 నాటి రికార్డులు కమిటీ వద్ద ఉన్నాయని ఓవైసీ చెప్పారు. శతాబ్దానికి పైగా అక్కడ ప్రార్థనలు జరుగుతున్నాయని ఒవైసీ తెలిపారు. ఇది 'వక్ఫ్ బై యూజర్' పరిధిలోకి వస్తుందని చెప్పారు. ఏళ్ల తరబడి అక్కడ ప్రార్థనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పుడు ఆ భూమిపై హక్కు ఎలా కోరుతుందని ఓవైసీ ప్రశ్నించారు. 'మసీదు ముందే ఉంది.. కలెక్టరేట్ ఆ తర్వాత వచ్చింది' అని వ్యాఖ్యానించారు. మసీదును కూల్చేందుకు బుల్డోజర్ ఉపయోగించడాన్ని తప్పుబట్టారు. 'నా మత స్వేచ్ఛ మీ దయపై ఆధారపడి లేదు' అని స్పష్టంచేశారు.కోర్టు ఆదేశాల మేరకే కూల్చివేత చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మసీదును ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ నిర్మాణంగా కోర్టు గతంలో ప్రకటించింది. ముస్లిం పక్షం దాఖలు చేసిన అప్పీల్‌ను జిల్లా న్యాయస్థానం శుక్రవారం తిరస్కరించింది. దాంతో శనివారం భారీ భద్రత మధ్య కూల్చివేత చేపట్టారు. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగింది. సహారన్‌పూర్ వెళ్లేందుకు సిద్ధమైన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్‌ను పోలీసులు ఇంటి నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు.ఆమె నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ కూడా కూల్చివేతను తప్పుబట్టారు. భూమి రికార్డులు, వక్ఫ్ బోర్డు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. ఈ పరిణామంతో పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది.

పాలిటెక్నిక్ పిల్లలతో చెలగాటం వద్దు..

కమిటీల పేరుతో కాలయాపన చేయొద్దు : హరీశ్ రావు

కానీ ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చిన 3 సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం వల్ల పిల్లల చదువులు మధ్యలో ఆగిపోతా ఉన్నాయన్నారు.మొన్న గజ్వేల్‌లోని శ్రీ కృప ఫార్మసీ కాలేజీలో చదువుకునే పిల్లలు నా దగ్గరకు వచ్చారు. 'అన్నా, మా బీ ఫార్మసీ అయిపోయింది. కానీ కాలేజీ వాళ్లు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మాకు ఎం ఫార్మసీలో సీటు వచ్చింది. సర్టిఫికెట్లు ఇస్తే మేము పోయి ఎం ఫార్మసీలో జాయిన్ అవుతాం. నాలుగో తారీఖే లాస్ట్ డేట్' అని చెప్పారు. నేను కాలేజీ వాళ్లకు ఫోన్ చేశాను. కాలేజీ వాళ్లు మూడేళ్ల నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు. మేము ఎలా సర్టిఫికెట్లు ఇస్తాం..? మేము లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేకపోతున్నాం. మేము సర్టిఫికెట్లు ఇవ్వవలేము అంటున్నారు. పిల్లలేమో కళ్లల్లో నీళ్లు పెట్టుకుంటున్నారు. రెండు రోజులే టైమ్ ఉంది అన్నా. మేము ఎం ఫార్మసీలో జాయిన్ కాకపోతే మా విద్యా సంవత్సరం నష్టపోతాం అని పిల్లలు ఒకవైపు బాధపడుతున్నారు. అంటే రేవంత్ రెడ్డి గారు ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల జీవితాలతో ఆడుకుంటా ఉన్నారు. ఇవాళ ఎందుకు మీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని నేను అడుగుతున్నానన్నారు హరీశ్ రావు.ఆనాడు కాంగ్రెస్ పార్టీ బకాయిలు పెట్టిన రెండు వేల కోట్లను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ తొమ్మిది ఏళ్లలో ఇరవై వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఇచ్చి పిల్లలను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ఫార్మసీ, లా తదితర కోర్సుల్లో చదివించింది. కానీ ఈ రేవంత్ రెడ్డి మాటలే ఎక్కువ, చర్యలు తక్కువ. ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలే కావడం లేదు. మా పాలిటెక్నిక్ పిల్లలు వచ్చారు పాపం, ఇవాళ ఈ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటు పరం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు మండిపడ్డారు. పిల్లల దగ్గర ఫీజు రూ.5 వేలో, రూ.15 వేలో కడితే మూడేళ్ల పాలిటెక్నిక్ అయిపోతుంది. దీన్ని తీసుకుపోయి స్కిల్ యూనివర్సిటీలో కలుపుతా ఉన్నారు రేవంత్ రెడ్డి.

ఎస్ఐఆర్ అనామలిస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి..!

జిల్లా అదనపు కలెక్టర్ సంగీత

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ : ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో గుర్తించిన వ్యత్యాసాలు (అనామలిస్), నో మ్యాపింగ్ ఓటర్లకు ఆలస్యం చేయకుండా నోటీసులు జారీ చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) స్పెషల్ కంపేయిన్ లలో బూత్ లెవల్ అధికారులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సంగీత ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలో ఎస్ఐఆర్ అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ,ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ కంపేయిన్ వంటి తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఎస్ఐఆర్, అనామలిస్ ,నో మ్యాపింగ్ ఓటర్లకు బూత్ లెవల్ అధికారులు వేగంగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేయడంలో ఆలస్యం చేయవద్దని, నోటీసు అందుకున్న ఓటరు విచారణకు తప్పనిసరిగా హాజరై సంబంధిత వివరాలు సమర్పించాలని తెలిపారు. ఓటరు కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అవసరమైన పత్రాలతో విచారణకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. బీఎల్ఓలు ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను ఓటర్లకు పూర్తిగా తెలియజేయాలని సూచించారు. ఓటర్లు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాని వివరాలను సమర్పించాలని తెలిపారు. నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి పౌరుడు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు మొదటి దశ ఈ నెల 5 ,6వ తేదీ ఆదివారం , రెండవదశ 12వ తేదీ శనివారం, 13వ తేదీ ఆదివారం స్పెషల్ కంపేయిన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన సవరణలు ఉంటే నిర్ణీత ఫారాల ద్వారా దరఖాస్తు చే సుకునేందుకు ,బి ఎల్ ఓ లు సహకార్తిస్తారని అన్నారు. జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) స్పెషల్ కంపేయిన్ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 5,6, 12, 13 తేదీ లలో స్పెషల్ కంపేయిన్ కొనసాగనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటర్లు తమకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) స్పెషల్ కంపేయిన్లు జరిగే రోజుల్లో సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్దేశిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా హాజరవుతారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. దరఖాస్తుదారులు, ఓటర్లు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలకు హాజరై ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలని సూచించారు.

ముఖ్యంగా తమ పేరు జాబితాలో ఉందో లేదో, నవారా దైన వివరాలు నక్రమంగా ఉన్నాయా లేదో పరిశీలించుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామా, ఇతర వివరాల్లో తప్పులు, మార్పులు లేదా లోపాలు ఉంటే వాటిని గుర్తించి సవరణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సంబంధిత ఈఆర్ఓ లు , ఏఈఆర్ఓలు కార్యాలయాల్లో కూడా క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సమర్పించవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు స్పెషల్ కంపేయిన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు ఉంటే నిర్ణీత ఫారాల ద్వారా సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆఫ్రికా పెద్దగా.. గ్రీన్‌ల్యాండ్ చిన్నగా..

త్వరలో కొత్త ప్రపంచ పటం

ఎక్కువ పెద్ద సైజులో చూపించారు. అయితే కొత్త మ్యాప్‌తో ఆ సైజుల్లో మార్పులు జరగనున్నాయి. మ్యాప్ తమకు సమస్య కాదు అని, కానీ ప్రపంచం మమ్మల్ని మ్యాప్‌ల ఆధారంగా అర్థం చేసుకుంటుందని టోగో విదేశాంగ మంత్రి రాబర్ట్ దుస్సే తెలిపారు. మ్యాప్‌ల ద్వారా ఆఫ్రికా సైజు మారదు అని, కానీ ఆఫ్రికా ఖండం గురించి ప్రజల ఆలోచన మారుతుందని కొందరంటున్నారు. మ్యాప్ మార్పు తీర్మానాన్ని ఆఫ్రికా యూనియన్ స్వాగతించింది. 2018లో ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్ చేశారు. మెర్కేటర్ మ్యాప్‌లా కాకుండా.. వాస్తవ సైజుకు దగ్గరగా ఖండాల భూభాగాన్ని ఆ మ్యాప్‌లో చూపించాలనుకున్నారు. ఇక ఆఫ్రికా ఎంత పెద్ద సైజులో ఉందో .. ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్ ప్రకారం అంతే సైజులో కనిపించనున్నది. మెర్కేటర్ మ్యాప్‌లో పెద్దగా ఉన్న గ్రీన్‌ల్యాండ్ ఇప్పుడు కొత్త మ్యాప్‌తో తన సైజ్‌ను కోల్పోనున్నది. అయితే ఈ అంశాన్ని అమెరికా వివాదంగా మార్చింది. తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేసిన అమెరికా.. ఇది సైద్ధాంతిక చర్య అని విమర్శలు చేసింది. మెర్కేటర్ మ్యాప్ బదులుగా కొత్త మ్యాప్‌లను ప్రోత్సహించనున్నట్లు ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్ నోయల్ బారట్ తెలిపారు. ఇక వివాదాస్పద భూభాగాల అంశంలో మరో ఆందోళన మొదలైంది. ఈక్వెల్ ఎర్త్ మ్యాప్ ప్రకారం ఉక్రెయిన్‌లోని భూభాగాన్ని రష్యా ఆక్రమించినట్లుగా ఉంది. దీంతో ఆ మ్యాప్ విధానాన్ని ఉక్రెయిన్ వ్యతిరేకించింది. ఓటింగ్‌లో ఉక్రెయిన్ పాల్గొనలేదు. తీర్మానానికి యురోపియన్ యూనియన్ మద్దతు ఇచ్చింది. మ్యాప్‌లు మారినా బోర్డర్‌లు మారవని ఈయూ పేర్కొన్నది. పర్ఫెక్ట్ మ్యాప్ ఏదీ లేదన్న అభిప్రాయం కూడా వెల్లడైంది. భూమి గుండ్రంగా ఉన్నా.. మ్యాప్‌లు మాత్రం ఫ్లాట్‌గా ఉన్నాయన్నారు. విస్తీర్ణం, ఆకారం, దూరం, డైరెక్షన్ అంశంలో మ్యాప్‌లో మార్పులు ఉండనున్నాయి. అప్పట్లో మెర్కేటర్ మ్యాప్‌ను ప్రత్యేక అవసరాల కోసం క్రియేట్ చేశారు. నేవిగేషన్ ఆ మ్యాప్‌కు బలం. నావికులు ఆ మ్యాప్‌లో ఉన్న స్ట్రెయిట్ లైన్ల ద్వారా ప్రయాణం చేసేవారు. దేశాల, ఖండాల సైజును మాత్రం మ్యాప్‌తో పోల్చలేమన్నారు. యూఎన్ తీర్మానంలో మెర్కేటర్ మ్యాప్‌ను బ్యాన్ చేయలేదు. ప్రభుత్వాలు, స్కూళ్లు, టెక్నాలజీ కంపెనీలు ఆ మ్యాప్‌ను రిప్లేస్ చేయాలని కూడా ఆ తీర్మానంలో కోరలేదు. కేవలం భూమి సైజుతో పోలుస్తూ.. ఈక్వెల్ ఏరియా మ్యాప్‌లను ప్రోత్సహించాలని యూఎన్ భావిస్తున్నది. ఈ ప్రతిపాదనకు భారత్ కూడా మద్దతు తెలిపింది.

విద్యాశాఖలో కీలక మార్పులు..

విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు.విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు.కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

రాజకీయాల నుంచి తప్పుకుంటా..

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన

వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి

ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్న అయ్యన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు.మరోవైపు, రేపు నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు: బండి సంజయ్

ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్

ఉపాధ్యాయులు అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

ఉపాధ్యాయుల కన్నీళ్లతో ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడదని, ఈ పచ్చి నిజాన్ని కాంగ్రెస్ పాలకులు తక్షణమే గ్రహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అర్థాకలితో అలమటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువు లందరికీ శుభాకాంక్షలు తెలిపుతున్నానని అన్నారు. రాష్ట్రంలో పీఆర్సీ అమలు కాకపోయినా, డీఏలు ఇవ్వకపోయినా ఓర్పుతో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని కొనియాడారు. బడినే సర్వస్వంగా భావించి కొవ్వొత్తిలా కరిగిన రిటైర్డ్ టీచర్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక మలిసంధ్యలో ఆఫీసుల చుట్టూ కాళ్లకు చెప్పులరిగేలా తిరగడం అత్యంత విచారకరమన్నారు.స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల కనీస సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గురువులకు ఉచిత హామీల పాఠాలు చెప్పడం మానేసి, వారి సమస్యలను పరిష్కరించడం అనే ప్రాథమిక పాఠాన్ని నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. టీచర్స్ డే రోజైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వడమే ఆ ఉపాధ్యాయ లోకానికి ఇచ్చే నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం సారధ్యంలో వేలాదిమందికి జీవనోపాధి గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్

- కొన్ని కారణాలవల్ల అన్ బ్లాక్ అయిన కార్మికుల ఆధార కార్డ్ తిరిగి పునరుద్ధరణ - టీడీపీ చీఫ్ పల్లా శ్రీనివాస్ రావు

విశాఖ స్టీల్‌ప్లాంట్ కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధి, వేలాది కుటుంబాల జీవనోపాధితో ముడిపడి ఉన్న కీలక సంస్థ అని ఏపీ టీడీపీ చీఫ్ , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.ఈరోజు ఉదయం విశాఖ స్టీల్‌ప్లాంట్ అడ్మినిస్ట్రేటివ్ భవనంలో ఎంపీ శ్రీభరత్, ప్లాంట్ సీఎండీ ఎం.ఎన్.వి.ఎస్. ప్రభాకర్‌లతో కలిసి పల్లా శ్రీనివాసరావు కీలక సమీక్షా సమావేశంలో స్టీల్ ప్లాంట్ అభివ్రుది పై జరిగిన చర్చలో పాల్గొన్నారు.ప్రస్తుతం లాభాల బాటలో పయనిస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసి, పూర్తి సామర్థ్యంతో అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్టీల్ ప్లాంట్ అభివ్రుది కి అంకితభావంతో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ స్టీల్‌ప్లాంట్ మరింత బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందనీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పునరుద్ధరణకు రూ.14 వేల కోట్లు కేటాయించడం, ప్లాంట్ కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు.ప్లాంట్ భవిష్యత్తుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్పష్టం చేశారు. ఉత్పత్తి, ఆర్థిక పరిస్థితులు, కార్మికుల సమస్యలు, నిర్వాసితుల అంశాలపై సీఎండీతో సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. యాజమాన్యం చేపడుతున్న చర్యలకు అధికారులు, కార్మికులు సమష్టిగా సహకరించాలని పిలుపునిచ్చారు.ప్లాంట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన దాదాపు 8 వేల మంది ఆర్-కార్డు నిర్వాసితులకు రిక్రూట్‌మెంట్‌లో తొలి ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని సమావేశంలో ప్రతిపాదించినట్లు పల్లా తెలిపారు. గతంలో సమ్మె సమయంలో కొన్ని కారణాలతో కార్మికుల ఆధార్ కార్డులు బ్లాక్ అయిన అంశాన్ని సీఎండీ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని తక్షణమే అన్‌బ్లాక్ చేసేందుకు సుముఖత వ్యక్తం చేసిందని తెలిపారు.ఆర్ అండ్ బీ రోడ్డు పరిధిలోని భూ వివాదాలు, కోర్టు ఉత్తర్వుల మేరకు రైతులకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు అంశాలపై సమావేశంలో చర్చించినట్లు పల్లా వెల్లడించారు. ప్లాంట్‌పై ఉన్న ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, భవిష్యత్తులో మరింత పటిష్టమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, యాజమాన్యం కలిసి పనిచేస్తున్నాయని పల్లా శ్రీనివాస్ రావు తెలిపారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న కాంగ్రెస్.....

తలసాని శ్రీనివాస్ యాదవ్.

కాలేజీ పీజుల రీయింబర్స్మెంట్ చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందని మాజీ మంత్రి,సనత్నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు.పద్మారావునగర్ లోని ఎస్ పి కళాశాల నుండి వందల సంఖ్య విద్యార్థులతో కలసి బి ఆర్ ఎస్ పద్మమారావునగర్ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కళాశాలకు బాకీ ఉన్న పీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలని అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ కి ముఖ్య అతిథిగా హాజరైన తలసాని శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులతో కలిసి ఎస్ పి కళాశాల నుండి పద్మారావునగర్ ఎన్ టి ఆర్ కూడలి వరకు భారీ నిరసన ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం పద్మారావునగర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్ద తలసాని మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం కళాశాలకు బాకీ ఉన్న పీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నాడని అన్నారు.దీంతో రాష్ట్రంలోని విద్యార్థులు అనేక విధాలుగా ఇబ్బందులుపడుతున్నారని అన్నారు.ర్యాలీలో బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు, ఎస్ పి కళాశాల,విజ్ఞాన భారతి కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులు..!

పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు గురు పూజోత్సవ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, తెలంగాణ మంజీరా న్యూస్ :

సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడని పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ,పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఉపాధ్యాయులను కొనియాడారు. శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో గురు పూజోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఏ.డి శ్రీనివాసరావు ,సీఎంఓ రాజు , ఏ ఎం ఓ సుదర్శనమూర్తి, ఏ.ఎస్.ఓ నవీన్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన, గావించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ 138 గురుపూజోత్సవ వేడుకలు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నామన్నారు. తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదేనని, గురువుకు మించిన దైవం ఈ లోకంలో లేదని పేర్కొన్నారు. విద్యా బోధనలో మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, భవిష్యత్తును ఇచ్చేది గురువేనని పేర్కొన్నారు. పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. పాఠశాలల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, విద్యకు ప్రథమ ప్రాధాన్యతనివ్వడమేనని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సమాంతరంగా కృషి చేస్తున్నామని, తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులని అన్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి, సత్కరించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతమైన ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అభినందించారు. ఉపాధ్యాయుల మోటివేషన్ వల్లే తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధం అయ్యానని. తన ఉన్నతికి దోహదపడిందని కాబట్టే తాను ఐ.ఏ.ఎస్ అయ్యానని ఉపాధ్యాయులు కృషిని అభినందిస్తూ, ఇదే కృషితో మన జిల్లా ఉత్తమ ఫలితాలతో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ నేతృత్వంలో విద్యా రంగం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ఉండగా వేలాది మంది విద్యను అభ్యసిస్తూ లబ్ధి పొందుతున్నారని అన్నారు. విద్యారంగంలో కొత్త శకం ఆవిష్కృతం అవుతుందన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందని తెలిపారు. గుణాత్మక విద్యను అందిస్తూ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నదన్నారు. అంతకు ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ రాధిక భూపతి రాజు తదితరులు ప్రసంగించారు.ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను కొనియాడుతూ పిల్లల భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, మొెంటోతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

చదువు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలి

న్యాయమూర్తి టి.దుర్గరాణి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కమ్ స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి టి. కలిందింది దుర్గారాణి హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని, చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతను కూడ పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చట్టాలను తెలుసుకొని, ఇతరుల హక్కులను గౌరవిస్తూ మంచి పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయ అవగాహన కల్పించడంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. న్యాయ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టపరమైన అంశాలపై విలువైన సమాచారం అందిందని పాఠశాల సిబ్బంది తెలిపారు.

హామీలు అమలు చేయాలి

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా నాలుగో రోజు సంగారెడ్డిలో విద్యార్థి--యువజన నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూలి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. అధికారం కోసం అవగాహన లేకుండా ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా యువత, విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని ఆరోపించారు. హామీలు అమలు చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ పోరాటం మరింత ఉధృతం అవుతుంది. యువత, విద్యార్థుల పక్షాన చివరి వరకు నిలబడతాం అని ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం అని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలి. లేకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో విద్యార్థులు, యువజన నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో చంద్ర గౌడ్, మాజీ డీసీసీబీ వైస్ పట్నం మాణిక్యం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, హకీం, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి , మనోహర్ గౌడ్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్ పెద్ద ఎత్తున యువకులు విద్యార్థులు పాల్గొన్నారు .

రాజకీయ విమర్శలు హద్దులు దాటితే సహించేది లేదు..?

మాసాయిపేట / నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డిపై నిరాధార ఆరోపణలు చేసిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మాసాయిపేట మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరన్నగారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్లలో మాసాయిపేట ప్రాంతం అభివృద్ధికి పూర్తిగా నోచుకోలేదని విమర్శించారు. మాసాయిపేట మండలంలోని హకీంపేట, నాగ్సన్‌పల్లి గ్రామాల రోడ్లను గత పాలకులు ఎందుకు పట్టించుకోలేదో చంద్రగౌడ్, బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాసాయిపేట మండలం అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్‌కు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గత పదేళ్లలో మాసాయిపేట ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాల్సింది పోయి, పదేళ్లు వెనక్కి నెట్టిన నాయకులు ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మాసాయిపేట గ్రామ అభివృద్ధికి నిధులు సమకూర్చడంతో పాటు 49 ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేసిన ఆవుల రాజిరెడ్డి గారు, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మాసాయిపేట ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్నారని అన్నారు. ఈ ప్రజాదరణను చూసి అసూయ, ఆవేదనతోనే చంద్రగౌడ్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆవుల రాజిరెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగితే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని స్పష్టం చేశారు. ఇప్పటికైనా చంద్రగౌడ్ వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలకు స్వస్తి పలకాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయంగా దీటైన సమాధానం ఇవ్వడంతో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మాసాయిపేట మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఉపాధ్యాయులు దినోత్సవాన్ని పురస్కరించుకొని జూనియర్ సివిల్ జడ్జి కమ్ స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి టి. కలిందింది దుర్గారాణి హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు, రాజ్యాంగ విలువలు మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాలల హక్కులు, బాల్య వివాహాల నిషేధం, బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మహిళలు మరియు బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలపై వివరించారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, వ్యక్తిగత సమాచార భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎటువంటి భయాందోళనలకు గురికావద్దని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని, చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ప్రతి విద్యార్థి చట్టాలను తెలుసుకొని, ఇతరుల హక్కులను గౌరవిస్తూ మంచి పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయ అవగాహన కల్పించడంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. న్యాయ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టపరమైన అంశాలపై విలువైన సమాచారం అందిందని పాఠశాల సిబ్బంది తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..!

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఉపాధ్యాయులు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్ధనూరు గ్రామ సర్పంచ్ పంబల జ్యోతి దుర్గాప్రసాద్ గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులే విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు, విలువలతో కూడిన విజ్ఞానాన్ని పెంపొందించి, సమాజానికి క్రమశిక్షణ గల విద్యార్థులను అందించే శక్తి సామర్థ్యాలు ఉపాధ్యాయులకు ఉంటాయని తెలుపడం జరిగింది. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో నడుచుకోవాలని వారు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని దేశ కీర్తిని పెంచే విధంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములు అయ్యేవిధంగా విద్యార్థులు పట్టుదలతో చదవాలని కోరడం జరిగింది.

ఆదివాసీ నర్సు శిరీష హత్యకు నిరసన

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఆదివాసీ బిడ్డ, హైదరాబాద్ తుక్కుగూడ ప్రైమ్ కేర్ హాస్పిటల్ నర్సు శిరీషను అత్యంత దారుణంగా మానభంగం చేసి హత్య చేసిన ఘటనపై ఆగ్రహం వ్యక్తమైంది. శనివారం సాయంత్రం పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో శిరీష చిత్రపటానికి క్యాండిల్ వెలిగించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జ్ మిట్టపల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ ఘటన సిగ్గుచేటు అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణే లేకుండా పోయిందని మండిపడ్డారు. నిందితుడు సనావుల్లాను వెంటనే కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో కూడా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పోలీసు శాఖకు సూచించారు.

తెలంగాణ మంజీరా

06, ఆదివారం, సెప్టెంబర్ 2026

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని పిప్రి గ్రామానికి చెందిన సంబవత్ జ్యోతి రమేష్ నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. నూతన గృహంలో ఆ కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కొప్షన్ సభ్యులు రషీద్, మాజీ మండల అధ్యక్షులు తాహిర్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్ మైతాబ్,మాజీ మండల అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, సర్పంచ్ మారుతి పటేల్, బీఎస్ వీర్ శెట్టి, రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ, వెంకట్ నాయక్ ఉపసర్పంచ్, కొండల్ రెడ్డి, దత్తు రెడ్డి , భూపాల్, మాణిక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి..!

చదువుకోవాల్సిన విద్యార్థులు ఫీజుల కోసం రోడ్డెక్కారు

ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదల అంశం నర్సాపూర్‌లో రాజకీయ వేడిని పెంచింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ఆందోళన చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తేలికగా తీసుకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ రాజకీయ పంచ్ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ విమర్శలకు అస్త్రంగా మలిచారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. "చదువుకోవాల్సిన విద్యార్థులు ఫీజుల కోసం రోడ్డెక్కే పరిస్థితి ఎందుకు వచ్చింది?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మాటలకే పరిమితం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి హోరెత్తిన నినాదాలు ధర్నా అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, బిఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ కొనసాగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ర్యాలీతో పట్టణంలో కొంతసేపు నిరసన వాతావరణం నెలకొంది. విద్యార్థుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఇప్పుడు కేవలం ఆర్థిక అంశంగా కాకుండా రాజకీయ పోరాటంగా మారుతోంది. నర్సాపూర్‌లో బీఆర్ఎస్ చేపట్టిన ఈ ఆందోళనతో కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి ఒత్తిడి పెరిగింది. ఒకవైపు ప్రభుత్వం సమస్యను పరిష్కరిస్తుందా? మరోవైపు విద్యార్థులు హెచ్చరించినట్టుగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విద్యార్థుల తో పాటు ఎమ్మెల్యే సునీతా రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అశోక్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గం నుండి అన్ని మండలాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఇందిరా పార్క్ వద్ద ధర్నా

నర్సాపూర్ తెలంగాణ మంజీరా న్యూస్

టీపిసిసి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రతిపక్ష నేత కేసీఆర్ వేయి రోజులుగా ప్రజలకు అందుబాటులో లేకపోవడానికి నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివన్న గారి ఆంజనేయులు గౌడ్, ధర్నాకు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జిల్లాలోని టిపిసిసి నాయకులు అన్ని మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు హైదరాబాదులో ఆదివారం ఉదయం 10 గంటలకు ధర్నా మరియు నిరసన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో గౌరవ మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

ఘనంగా శ్రీ కష్ణజన్మాష్టమి వేడుకలు..!

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పటాన్చెరులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ, అన్నప్రసాద వితరణ కమిటీ, ఆలయ ధర్మకర్త, ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా నిత్య హోమం, బలిహరణం పల్లకి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ, అన్నదాన కమిటీతో పాటు కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన లిఎంకేవై టీం సభ్యులను ఆలయ ధర్మకర్త, మెట్టు కుమార్ యాదవ్ ఆశీర్వచనాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు సేవా కార్యక్రమాల నిర్వహణలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సాయిబాబా మందిర 9వ వార్షికోత్సవం

మందిరం అధ్యక్షులు కోడూరు లక్ష్మీ రాములు

సదాశివపేట, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండలం పరిధిలోని ఇశ్రితాబాద్ గ్రామంలోని సాయిబాబా మందిర ఆలయ అధ్యక్షుని కోడూరు లక్ష్మి రాములు ఆధ్వర్యంలో శనివారం 9వ వార్షికోత్సవం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం నాడు ఉదయం పల్లకి సేవ, మధ్యాహ్నం హారతి, అనంతరం గత 8 సంవత్సరాలుగా వార్షికోత్సవం పెద్ద నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇశ్రితాబాద్ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్, ఆలయ పంతులు మంజునాథ్, జి.రాములు, రామతీర్థం, బి. రాములు, నర్సింలు, పాండు, కంది మల్లేశం, కోడూరు కృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గురువు చూపిన మార్గం... విద్యార్థుల భవిష్యత్ కు పునాది

కాకతీయ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..!

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లేశం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, జ్ఞానం, మంచి విలువలను అందిస్తూ భావితరాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశం, ఉపాద్యాయరాలు, ఉపాద్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు

అభివృద్ధి కాంగ్రెస్ తోనే..! ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ ప్రజాపాలన వెయ్యి రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ పట్టణంలో నిర్వహించిన భారీ సంబరాలు,ర్యాలీలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపి. సురేష్ కుమార్ శేట్కర్, శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు కార్యకర్తలతో కలిసి బారి ర్యాలీ గా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని తెలియజేశారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని, దాదాపు వేల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కొత్త రేషన్ కార్డులను అందించడంతోపాటు రేషన్ కార్డు పొందిన కుటుంబాలకు దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, వంటి తదితర సంక్షేమ పథకాలు అందించారని పేర్కొన్నారు. నియోజకవర్గనికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,47 కోట్లతో ఏటీసీ సెంటర్ మరియు 5 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్క్,ఇండోర్ ఔట్డోర్ స్టేడియం, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా 21 వేల కోట్ల రూపాయలతో 25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో చేస్తుంటే, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జీర్ణించుకోలేక, ఫ్రస్టేషన్కు గురవుతున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజలు గత పాలనను, ప్రస్తుత పాలనను బేరీజు వేసుకొని ఎంపీ, గ్రామ పంచాయతీ మరియు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను చిత్తుగా ఓడించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు మాజీ సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గురువు చూపిన మార్గం... విద్యార్థుల భవిష్యత్ కు పునాది

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..!

ఉపాద్యాయు వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ సంగమేశ్వర్

మునిపల్లి, తెలంగాణ మంజీరా న్యూస్

ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని వీరభద్ర విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంగమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, జ్ఞానం, మంచి విలువలను అందిస్తూ భావితరాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ ఉపాద్యాయరాలు, ఉపాద్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరభద్ర విద్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..!

అకట్టుకున్న చిన్నారుల ఆట పాట

అంగరంగవైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి సంబరాలు

మునిపల్లి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని కంకోల్ గ్రామంలోని వీరభద్ర పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ సంగమేశ్వర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ప్రార్థన అనంతరం విద్యార్థులు కృష్ణుని భజనలు, పాటలు పాడడం జరిగింది. తరువాత ఉట్టి కొట్టే కార్యక్రమంలో వీరభద్ర విద్యాలయం యాజమాన్యం కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. కృష్ణ, బలరాములు, యశోద, గోపికల వేషధారణలో విద్యార్థులు చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల కోలాటం, అభినయ గేయాలు, చెక్క భజన, ఘోష్, నృత్యాలు ఎంతో ఉత్సాహంతో చేయగా అందరూ జై శ్రీకృష్ణ అంటూ కేరింతలు కొట్టిన అనంతరం పాఠశాల కరస్పాండెంట్, పాఠశాల డైరెక్టర్ సంగమేశ్వర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతీ సంవత్సరం ఎంతో ఆనందంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. "దుష్ట శిక్షణ ధర్మ రక్షణ కోసం శ్రీ కృష్ణ పరమాత్ముడు అవతరించి విశ్వ కళ్యాణం కోసం ద్వాపర యుగంలో కృష్ణావతారుడిగా, పాండవుల రథ సారధిగా, మార్గ దర్శకుడిగా ప్రపంచాన్ని రక్షించాడని ఈ ప్రపంచమంతా కృష్ణ మయం అని తెలిపారు. సుమారు మంది విద్యార్థులు చక్కటి వేషాధారణతో అందరిని అలరించారు.